
ప్రజాశక్తి

శనివారం 20 జనవరి 2024 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సిఎం జగన్మోహనరెడ్డి, మంత్రులు, అధికారులు

కిక్కిరిసిన ఎంజి రోడ్డు

జై భీమ్ నినాదాల హోరు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ఎంజి రోడ్డు స్వరాజ్యమైదానంలో శుక్రవారం జరిగిన 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ, స్మృతివనం ప్రారంభోత్సవాలకు జనం భారీగా తరలివచ్చారు. 'సామాజిక న్యాయ శిల్పం' ఆవిష్కరణ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో బహిరంగ సభ జరిగింది. స్టేడియం జనంతో నిండిపోయింది. స్టేడియం బయట బందర్ రోడ్డు, స్టేడియం చుట్టుపక్కల కూడా జన సందోహం కనిపించింది. జై భీమ్ నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తింది. ఈ సందర్భంగా మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి సిఎం జగన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి

(మిగతా 6లో)

సభకు హాజరైన జనం





వారధి వద్ద స్తంభించిన ట్రాఫిక్‌తో నిలిచిన

స్తంభించిన ట్రాఫిక్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చిన వాహనాలతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ట్రాఫిక్ ఆంక్షలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎటునుండి ఎటు వైపు వెళ్లాలో కూడా తెలియక నగరవాసులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. నగరంలో ప్రధాన రహదారి ఎంజి రోడ్డులో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర ఉదయం నుండే సాధారణ వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ముందుగా ట్రాఫిక్ మళ్లింపు ఉందని ప్రకటించినప్పటికీ స్పష్టత లేకపోవడం, ఉదయం 10 గంటల నుండే బెంజిసర్కిల్ వద్ద నుండి ఎం.జి.రోడ్డు మీదుగా రాకపోకలు అనుమతించకపోవడంతో ప్రజలకు ఇక్కట్లు తప్పలేదు. వాహనాలు లేకుండా నడచకుంటూ వెళ్లాలని పోలీసులు తెలియచేయడంతో బెంజిసర్కిల్ వద్ద నుండి ఎంజి రోడ్డులోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన వారు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. దీంతోపాటు మొగల్‌రాజపురం మీదుగా ట్రాఫిక్ మళ్లించడం, ఇతర ప్రాంతాల నుండి ఆర్‌టిసి బస్సుల ద్వారా జనాలు రావడంతో బస్సుల రాకతో మొగల్‌రాజపురంలో ప్రధాన రహదారులన్నీ బస్సులతో నిండిపోయాయి. నగరంలో ఎక్కడ చూసినా వాహనాలు రద్దీతో ఎక్కడి నిలిచిపోవడంతో గంటలకొద్దీ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

ప్రహసనంగా ధాన్యం సేకరణ

- మిల్లు యజమానులు చెప్పినంత చెల్లిస్తేనే దిగుమతి
- ఆన్‌లైన్ సమస్యలతో నూర్పిళ్లకు నిరాసక్తత
- దిగుబడి అంచనా 10 లక్షల టన్నులు
- ఇప్పటికి సేకరణ 3.23 లక్షలు మాత్రమే

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పిల్లి గుడ్డిదయితే ఎలుక ఎక్కిరించిందన్నట్లు ఉంది జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారుల పనితీరు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్ముకోవడం రైతులకు పెద్ద సమస్యగా మారింది. రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకె)ల్లో నిర్ణయించిన ధరలో రైస్ మిల్లర్లు భారీగా కోతపెడుతున్నారు. కోత పెట్టిన మొత్తం తిరిగి తమకు చెల్లిస్తేనే రైతుల ధాన్యం మిల్లర్లు అన్‌లోడ్ చేసుకుంటున్నారు. మరోపక్క ఆన్‌లైన్ సమస్యలు వేధిస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో రైతులు వరి నూర్పిళ్ళకు వెనుకంజ వేస్తున్నారు. దీంతో సేకరణ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. గత ఏడాది సేకరించిన మొత్తంతో పోల్చినప్పుడు ఇప్పటికి సగం కూడా పూర్తవ్వలేదు.

కృష్ణాజిల్లా ఘంటసాల మండలం చిట్టూర్పుకు చెందిన పరుచూరి వెంకటేశ్వరరావు తాను పండించిన ధాన్యాన్ని ఆర్‌బికె ద్వారా విక్రయించారు. అయితే ఆ ధాన్యాన్ని ఘంటసాల రైస్ మిల్లుకు రవాణా చేయాలని ఆన్‌లైన్‌లో సూచించారు. తీరా అక్కడికి ధాన్యాన్ని తీసుకెళితే ఆర్‌బికె నిర్ణయించిన ధరకు రైస్‌మిల్లరు దిగుమతి చేసుకునేందుకు నిరాకరించారు. రైతు తన ఇంటి నుంచి తీసుకెళ్లి రూ.12,500 మిల్లరుకు చెల్లించిన తర్వాతే మిల్లులో ధాన్యం దిగుమతి చేసుకున్నారు. అలాగే చిట్టూర్పు రెవెన్యూ గ్రామంలో కౌలుకు చేస్తున్న చల్లపల్లి మండలం వక్కులగడ్డకు చెందిన కౌలు రైతు గోవర్ధన్ ధాన్యానికి చిట్టూర్పు ఆర్‌బికెలో రూ.1350 ధర నిర్ణయించారు. ఘంటసాల రైస్‌మిల్లుకు ధాన్యం పంపితే రూ.1200కు మాత్రమే కొంటామన్నారు. దీంతో సదరు కౌలు రైతు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రం నుంచి వెళ్లిన అధికారులు మిల్లుదగ్గర ఉన్న ధాన్యం తనిఖీ చేసి చిట్టూర్పు ఆర్‌బికెలో నిర్ణయించిన ధర సరైనదిగా నిర్ధారించారు. అయితే మిల్లరు మాత్రం తాము నిర్ణయించిన ధరకు విక్రయించకుంటే ధాన్యం వెనక్కి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. గత్యంతరం లేక మిల్లరు నిర్ణయించిన ధరకే కౌలు రైతు ధాన్యం విక్రయించారు. ఇలా విక్రయించడం వల్ల ఒక్కో బస్తాకు రూ.150 కోల్పోయాడు. 90 బస్తాలకు (75 కిలోల బస్తా) సంబంధించి రూ.13, 500 కోల్పోయాడు. ఇది ఈ ఇద్దరు రైతుల సమస్యేకాదు... ఈ ఒక్క ఆర్‌బికెలో ఎదురవుతున్న సమస్య మాత్రమే కాదు..జిల్లాలో ధాన్యం విక్రయిస్తున్న రైతులంతా ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు.



జిల్లా పౌరసరఫరాల సంస్థ నిర్లక్ష్యం

ధాన్యం సేకరణలో రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులను పౌరసరఫరాల సంస్థ అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఆర్‌బికెలో నిర్ణయించిన ధరకు మిల్లర్లతో కొనుగోలు చేయించి రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే పరిస్థితి దానికి భిన్నంగా మారిపోయింది. ఈ క్రమంలోనే సంబంధితశాఖ అధికారులకు రైతులు కష్టాలు పట్టడం లేదని, మిల్లర్లు ఆడమన్నట్టు ఆడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.

ఆన్‌లైన్ కష్టాలు ఇలా

రైతులకు స్థానికంగా రైస్ మిల్లులు అందుబాటులో ఉన్నా ఆన్‌లైన్‌లో 10 నుంచి 18 కిలో మీటర్ల దూరంలో ఉన్న రైస్‌మిల్లులకు ధాన్యం రవాణా చేయాలని ట్రక్ షీట్‌లు వస్తున్నాయి. చిట్టూర్పులో ఉన్న రైస్‌మిల్లుకు ట్రాక్టర్ కిరాయి ఒకలోడుకు రూ.1500 తీసుకుంటుంటే

(మిగతా 6లో)



అవనిగడ్డ, తిరువూరుల్లో అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించి నిరసనలు తెలుపుతున్న అంగన్వాడీలు



అంబేద్కర్ విగ్రహాలకు వినతులు సమర్పించి అంగన్వాడీల నిరసన

(వార్తలు లోపలి పేజీల్లో)

22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

ప్రజాశక్తి-విజయవాడ : ఈనెల 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. శుక్రవారం వెలగపూడి సచివాలయం నుంచి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముకేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, ఓటర్ల తుది జాబితా ప్రచురణ, ఎన్నికల సిబ్బంది డేటా బేస్, ఆర్‌వో, ఏఆర్‌వోలకు శిక్షణ, జాతీయ ఓటర్ల దినోత్సవం (జనవరి 25) తదితరాలపై సీఈవో సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా తుది ఓటర్ల జాబితా ప్రచురణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణకు అవసరమయ్యే ఉద్యోగుల డేటాబేస్ రూపకల్పనను పూర్తిచేయడంపై దష్టిసారించినట్లు వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం ఆర్‌వో, ఏఆర్‌వోల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం (ఎన్‌వీడీ) నేపథ్యంలో బూత్ స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్.దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతుల నిరసన


విజయవాడలో మద్దతు తెలుపుతున్న ఎపి కౌలు రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - విజయవాడ : మహిళల హక్కుల సాధన కోసం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చూపిన మార్గంలో అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని పలు కార్మిక సంఘాల నేతలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించటం, మహిళలపై జరుగుతున్న శ్రమ దోపిడి అరికట్టడం, శ్రమకు తగ్గ వేతనం చెల్లించటం వంటివి ప్రభుత్వం అంగన్వాడీలకు అమలు చేయాల్సి ఉందని వారు చెప్పారు. స్థానిక అలంకార్ సెంటర్లోని ధర్నా చౌక్ లో అంగన్వాడీల దీక్షా శిబిరం వద్ద నాయకులు శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలు మాట్లాడుతూ పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు నిరంతరం సేవలో ఉండే అంగన్వాడీ కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి చట్టాల అమలు చేయాలని 45వ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానించిన విషయాన్ని గుర్తు చేశారు. అంగన్వాడి యూనియన్ అఖిలభారత కార్యదర్శి ఎస్ వరలక్ష్మి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు అంగన్వాడీలకు సంబంధించి అనేక అంశాలను వెలుగులోకి తీసుకొచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ తీర్పును మరోసారి అధ్యయనం చేయాలని కోరారు. ఈ దీక్షా శిబిరంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, రాష్ట్ర నాయకులు ఎంఎ గఫూర్, వి.ఉమామహేశ్వరరావు, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, నాయకులు వెంకటసుబ్బయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు పి.ప్రసాద్, కె.పోలారి మాట్లాడారు. మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి అంగన్వాడీల ఆందోళనకు మద్దతుగా కరపత్రం విడుదల చేశారు. రైతు సంఘం నాయకులు వై కేశవరావు, కె ప్రభాకర్ రెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు నరసింహారావు, హరిబాబు, అంగన్వాడీల నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతిచ్చారు. ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు, కళారూపాలు ప్రదర్శించారు. **మైలవరం :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి పూలదండలు వేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శులు సిహెచ్.సుధాకర్, ఎం మహేష్‌లు మాట్లాడారు. సిఐటియు జి.కొండూరు మండల కార్యదర్శి కె.బాలకష్ణ, మైలవరం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షు కార్యదర్శులు పుష్పకుమారి, సిహెచ్ శారద, సెక్టార్ లీడర్స్ నిర్మల, మాణిక్యం, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామలో అంగన్వాడీల సమ్మె 39వ రోజు నందిగామలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. నందిగామ గాంధీ సెంటర్లో అంబేద్కర్‌ను వేడుకుంటూ నిరసన తెలియజేశారు. **జగ్గయ్యపేట:** తహసిల్దార్ కార్యాలయం నుండి సాయిబాబా గుడి వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ నాగమణి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాము మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అంజమ్మ, మధుకుమారి పాల్గొన్నారు. **తిరువూరు :** విజయవాడలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగంలో పేర్కొన్న తమ హక్కులను అంబేద్కర్ సాక్షిగా అమలు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తిరువూరు బోసుబొమ్మ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి విజ్ఞప్తి చేశారు.


జగ్గయ్యపేట


మైలవరం


నందిగామ


తిరువూరు

సిపిఎం సీనియర్ సభ్యులు వెంకటేశ్వర్లు మృతి


వెంకటేశ్వర్లు మృతదేహం వద్ద నివాళు లర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వత్సవాయి : సిపిఎం సీనియర్ సభ్యులు సాదినేని వెంకటేశ్వర్లు (67) శుక్రవారం మృతిచెందారు. వత్సవాయికి చెందిన ఆయన కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. చివరి వరకు సిపిఎం సభ్యులుగా కొనసాగారు. సిపిఎం సీనియర్ సభ్యులు చిరుమామిళ్ల హనుమంతరావు, మండల కమిటీ సభ్యులు మండేపూడి చంద్రశేఖర్, సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, కంచర్ల కొండయ్య, పార్టీ సభ్యులు గంగుల వెంకయ్య, పెంటి వెంకటేశ్వర్లు, భూతపల్లి బిక్షం, పెంటి వెంకయ్య, ఏసుపోగు వెంకటరత్నం పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. మండల కార్యదర్శి రమేష్ పార్థివ దేహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

21న ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - మైలవరం : ఈ నెల 21న ఆర్యవైశ్య సంఘం, వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం కార్యదర్శి కాజా మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రామాలయం వీధిలో మధ్యాహ్నం 2 గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు.

నేటి నుండి ఉరుసు మహోత్సవాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలో ప్రసిద్ధి గాంచిన హజరత్ సయ్యద్ షాబుఖారి దర్గాలో 427వ ఉరుసు మహోత్సవాలను 20, 21, 22 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నట్లు ముస్లిం మతగురువు అల్తాఫ్ రాజా తెలిపారు. సుమారు 2లక్షల మందికి పైగా యాత్రికులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. వివిధ మతాలకు సంబంధించిన మత గురువులు, పీఠాధిపతులు, చర్చి ఫాదర్‌లు కూడా హాజరవుతారన్నారు. ఉరుసు కార్యక్రమానికి హాజరయ్యే యాత్రికులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాట్లను నిత్యాన్నదాన భవనం దగ్గర ఏర్పాటు చేస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలియజేశారు.

4న కేన్సర్‌పై పోరాట సభ

ప్రజాశక్తి - కంచికచర్ల : 4న కేన్సర్‌పై పోరాట సభను విజయవంతం చేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కంచికచర్ల, వీరులపాడు మండలాల అధ్యక్షుడు శ్రీమన్నారాయణ కోరారు. ఈ మేరకు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ హలో ఆర్‌ఎంపి, హలో పిఎంపి కార్యక్రమం తాడిగడపలో జరుగుతుందని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని ఉమ్మడి కష్ణ జిల్లా అధ్యక్షుడు ఫెడరేషన్ కోశాధికారి కె.కష్టమూర్తి అన్నారు. ఈ మహాసభకు 13 జిల్లాల్లో ఉన్న గ్రామీణ వైద్యులు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్.జైలుద్దీన్, కంచికచర్ల, వీరుల పాడు మండలాల అధ్యక్షుడు ఎ.శ్రీమన్నారాయణ, కార్యదర్శి ఎస్. కొం డలరావు, ఉపాధ్యక్షుడు వసంతరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోశాధికారిగా రామారావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బొగ్గవరపు రాజారావు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ట్రజరర్‌గా జగ్గయ్యపేటకు చెందిన కొత్తమసు రామారావు ఎన్నికయ్యారు. అయనను మాజీ శాసన సభ్యులు శ్రీరాం తాతయ్య, శ్రీరాం రామ్మూర్తి, శ్రీరాం చిన్నబాబు, శ్రీరాం సాయిప్రసాద్, 21వార్డ్ కౌన్సిలర్ గేల్లా సంధ్యారాణి, షరబు వర్తక సంఘం ప్రతనిధులు వాసవికన్యకాపరమేశ్వరి దేవస్థానం చైర్మన్ కొంకిమల్ల వెంకట నారాయణ అభినందించారు.

గండేపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో శుక్రవారం నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు.

వైసిపి మునిగిపోయే నావ : కేశినేని చిన్ని


మాట్లాడుతున్న కేశినేని చిన్ని, తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి కంచికచర్ల : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ లాంటిదని, ఎంపీలు ఎమ్మెల్యేలు ఆపార్టీ నుంచి వెళ్ళిపోతున్నారని ఒకరిద్దరు అవాకులు చవాకులు పేలినంత మాత్రాన దేశం పార్టీకి ఏమీ కాదని, ప్రజలు ఒక్క ఛాన్స్ పేరుతో మోసపోయారని, ఒక్క ఛాన్స్ భ్రమలు తొలగిపోయాయని, ప్రజలందరూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఎదురుచూస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ చిన్ని అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ యార్డ్ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ స్వగహంలో గురువారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో కేశినేని చిన్ని మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో 175 నియోజకవర్గాలకు గాను 165 నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఎదురుచూస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో సామాన్య మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. తనలాంటి వారికే నియోజకవర్గంలో అన్యాయం జరిగితే, ఇక సామాన్య మహిళల పరిస్థితి ఏమిటి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, సర్పంచ్ మన్నేసాత్విక, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - కంచికచర్ల : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కంచికచర్లలో నన్నపనేని లక్ష్మీనారాయణ ఇంట్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి కేశినేని చిన్ని ఆత్మీయ సమ్మేళన ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ ఈ నందిగామ నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని దారుణాలు చేస్తున్నారని ఆరోపించారు. మొన్న నందిగామలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యపై సోషల్ మీడియాలో కరీముల్లా అలియాస్ దుబాయ్ కరీముల్లా అనే వ్యక్తి సాక్షాత్తు. మాజీ ఎమ్మెల్యే సౌమ్యపై అనుచిత వ్యాఖ్యలు చేసేలా అధికార పార్టీ నాయకులు ప్రోత్సహించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, నన్నపనేని లక్ష్మీనారాయణ గోగినేని అమర్నాథ్ మన్యం సాత్విక మురకొండ ఏడుకొండలు అల్లాడి కోటేశ్వరరావు రావెల ప్రసాదు అన్నదాత కష్ణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పేరుతో దోపిడీ'


మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రంలో దళితులను పొట్టన పెట్టుకొన్న వైకాపా ప్రభుత్వం 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్ర హాన్ని ఏర్పాటు చేస్తే ఆ పాపాలన్నీ పోతాయా అని రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తాళ్లూరు వెంకటేశ్వర్లు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కారుపాటి డేవిడ్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన జ్వాల, కారుపాటి వినోద్ (పండు), పసుమర్తి మహేష్, డోగుపర్తి నాగభూషణం, మాతంగి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పోచంపల్లిలోని 'గ్రామీణ వ్యవసాయ కషి అనుభవం కార్యక్రమం (ఆర్‌ఏడబ్ల్యుఈపి)లో భాగంగా వ్యవసాయ కళాశాల బాపట్ల విద్యార్థులు "జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 19 నుండి 25 వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాజీ వైస్‌ఎంపిపి బి.నాగిరెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణంరాజు మాట్లా డుతూ ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న 'కలుపు మొక్కలను తీసివేశారు. ఎన్‌ఎస్‌ఎస్ పిఒ డాక్టర్ విజయప్రకాష్ ఆర్‌ఎడబ్ల్యు ఈపి.విద్యార్థుల సహాయ అధ్యాపకులు డాక్టర్ ఆర్.బాలమురళీధర్ నాయక్, ఆర్‌ఏడబ్ల్యుఇపి విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దళితులను మభ్యపెట్టలేరు : దేవదత్

ప్రజాశక్తి - తిరువూరు : దళిత ఓట్లు దండుకొని 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి వారికి ఎలాంటి న్యాయం చేయకుండా మళ్లీ మాయ మాటలతో, అబద్ధాలతో దళిత ఓట్లను మళ్లీ 2024లో చేజెక్కించుకోవాలని విజయవాడ నగరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేపట్టారని, విగ్రహం పెట్టినంత మాత్రాన దళితులను మభ్యపెట్టలేరని టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదత్త ఆరోపించారు. ఆ పార్టీ దళిత నాయకులతో కలిసి శుక్రవారం తిరువూరులో దేవదత్తు విలేకర్లతో మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లుగా దళితులపై, 6 వేలకు పైగా దాడులు చేయించిన జగన్ పాపం కడుక్కోవటానికా విగ్రహం ఏర్పాటు చేశారని విమర్శించారు. 188 మంది దళితులను హత్య చేయించి దాని నుంచి పాప విమోచన కలగటానికా విగ్రహం పెట్టిందని అయన ప్రశ్నించారు.


మాట్లాడుతున్న దేవదత్

ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించకుంటే ఉద్యమం : యుటిఎఫ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా కార్యాలయం నుండి కోనేరు సెంటర్ వరకు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయి ఉన్న సుమారు 18 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. గత మూడు సంవత్సరాలుగా విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోకపోగా సమస్యను మరింత జటిలం చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.



ఉయ్యూరులో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

బకాయిలను వెంటనే చెల్లించకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు వారి ఆర్థిక అవసరాల కోసం దాచుకున్న నగదును జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం దారి మళ్లించి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజా శ్రీధర్, మచిలీపట్నం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వెంకటేశ్వరావు, ఓ.వి.నాగేంద్రరావు, ఎ.శ్రీనివాసరావు, ఆర్.వెంకటేశ్వరావు, పాపయ్య, కె.రంగనాథ్, ఎల్.వెంకటేశ్వరరావు, కె.వి.ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

ఉయ్యూరు: ఉయ్యూరు ప్రధాన సెంటర్లో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట్లవల్లూరు, ఉయ్యూరు, పమిడిముక్కల, మండలాల యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



టిడిపి సభ జయప్రదం పట్ల అభినందన

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడలో నిర్వహించిన రా... కదలి రా సభ జయప్రదం కావడం పట్ల కార్యకర్తల అభినందన కార్యక్రమం శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ సభకు ఐదు వేల మంది వస్తే గుడివాడ వదిలి వెళ్తానన్న ఎమ్మెల్యే కొడాలి నాని ఎక్కడని ప్రశ్నించారు. తను గుడివాడ వదిలి వెళ్తారో లేదా తమను పంపించమంటారో చెప్పాలన్నారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా పోలీసులతో నాని తమను అడ్డుకోవడం బాధాకరమన్నారు. పోలీసులు తమపై కేసులు పెట్టడం విడ్డురంగా ఉందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే నాని వల్ల ఇబ్బందులు పడిన ప్రతిఒక్కరికీ న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం నియోకవర్గ అధ్యక్షులు కకారాల సురేష్, పట్టణ, రూరల్, నందివాడ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్నాసిరావు, నాయకులు లింగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణనకు సహకరించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: కుల గణన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపీడీఓ చేకు చిన్న రాట్నాలు సూచించారు. శుక్రవారం ఉదయం చల్లపల్లి అగ్రహారంలో కుల గణన కార్యక్రమం ప్రారంభించారు. ప్రభుత్వం సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), పీఏసీఎస్ చైర్మన్ పాగోలు నాగ సీతా రామారావు (ఫణి), వైసిపి నాయకులు తుమ్మల వెంకటేశ్వరరావు, పంచాయతీ ఈఓ పేర్ని మాధవేంద్రరావు, పారిశుధ్య అధికారి కలతోటి సుధాకర్ పాల్గొన్నారు.

వేమన జయంతి

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో శ్రీ యోగి వేమన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం శ్రీ యోగి వేమన జయంతిని స్మరించుకొని గుడివాడ మునిసిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

కెఎల్ వర్సిటీ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్ లలో ఇంజనీరింగ్, డిగ్రీ, పి జి కోర్సులలో ప్రవేశానికై జాతీయస్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను రాష్ట్ర హెూం మంత్రి తానేటి వనిత శుక్రవారం విడుదల చేశారు. విజయవాడ మ్యూజియం రోడ్డులోని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కే ఎల్ ప్రవేశ పరీక్షా ఫలితాలను ఆన్ లైన్ ద్వారా విడుదల చేసిన



అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇంజనీర్లు దేశ అభివద్ధికి, సమాజ పురోగతికి ఎంతో అవసరమని అన్నారు. ప్రవేశ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్షలు నిర్వహించడం హర్షనీయమని అన్నారు. ఉన్నత విద్య చదువుకోవాలనుకునే మెరిట్ విద్యార్థులను మరింతగా ప్రోత్సహించాలని మంత్రి కోరారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించి ఇంజనీరింగ్ విద్యలో ప్రవేశం కల్పించేందుకు కెఎల్ యూనివర్సిటీ జాతీయ స్థాయిలో మూడు దశలుగా పరీక్షలను నిర్వహిస్తుందన్నారు. మొదటి దశలో నిర్వహించిన పరీక్ష ఫలితాలను ఈరోజు విడుదల చేయడం జరిగిందన్నారు. అలాగే రెండో దశ పరీక్షలను ఫిబ్రవరి 2నుండి 5వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు తాము నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షల్లో పాల్గొని ఉత్తమమైన ర్యాంకులు పొందటం ద్వారా కేఎల్ యూనివర్సిటీలో స్కాలర్షిప్ ద్వారా చదివే అవకాశం పొందవచ్చునని ఆయన తెలిపారు. జాతీయ స్థాయిలో ఏటా నిర్వాహిస్తున్న పరీక్షల్లో లక్ష మందికి పైగా హాజరువుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సెలర్స్ డాక్టర్ ఏ వి ఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు, యూనివర్సిటీ ఈ సి ఈ విభాగం అధిపతి డాక్టర్ సుమన్, అడ్మిషన్స్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్స్ బొబ్బిలి సత్యనారాయణ మూర్తి, హెచ్ ఎస్ ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. యూనివర్సిటీలో ప్రవేశం కోసం ఫిబ్రవరి 2 వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు నిర్వహించనున్న పరీక్షల షెడ్యూల్ ను కూడా మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

ఆధునిక టెక్నాలజీతో జావా 350 విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ద్విచక్ర వాహనాలలో అగ్రగామిగా ఉన్న జావా యెజ్డి మోటార్ సైకిల్ ఆధ్వర్యంలో జావా 350 వాహనాన్ని మార్కెట్లోకి విడుదల చేసినట్లు సంస్థ మేనేజర్ ఎం.ఎస్.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పటికపుడు వినూత్నమైన టెక్నాలజీతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునే విధంగా , పటిష్టమైన ఇంజనీరింగ్ సదుపాయంతో జావా 350ని ఆవిష్కరించినట్లు తెలిపారు. కొత్త జావా రు. 2,14,950 ఎక్స్ షోరూమ్ ధరగా నిర్ణయించారని తెలిపారు. అత్యంత వేగవంతమైన నిర్వహణతో పాటు ఉత్తమమైన బ్రేకింగ్, సురక్షితమైన క్లాసిక్ మోటార్ సైకిల్‌గా నిలుస్తుందని తెలిపారు. మెరూన్, నలుపు, సరికొత్త మిస్టిక్ ఆరెంజ్ రంగులలో అందుబాటులో ఉందని తెలిపారు. వివరాలకు నగరంలోని జావా షోరూమ్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

యునైటెడ్ జ్యూయలరీ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: యునైటెడ్ ఎగ్జిబిషన్స్ ఆధ్వర్యంలో నగరంలోని తొలిసారిగా అతి పెద్ద స్థాయిలో నగరంలోని ఎ ప్లస్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన జ్యూయలరీ ఫెయిర్‌ను శుక్రవారం ఉదయం విజయవాడ డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రానున్న పండుగలు, శుభకార్యాలు సందర్భంగా నగర వాసులకు ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేకంగా జ్యూయలరీ ఫెయిర్‌ను



ఏర్పాటుచేయడం అభినందనీయమని తెలిపారు. నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎగ్జిబిషన్స్ నిర్వాహకులు,యునైటెడ్ ఎగ్జిబిషన్స్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.కె. మనోజ్ మాట్లాడుతూ తాము గత 16 సంవత్సరాలుగా ఆభరణాల ప్రదర్శనను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. తొలిసారిగా 20వేల చదరపు అడుగలు విస్తీర్ణంలో 100కుపైగా జ్యూయలరీ స్టాల్స్‌ను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇందులో ముంబాయి, న్యూఢిల్లీ, బెంగుళూరు, కోల్‌కత్తా, చెన్నయ్, జైపూర్, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం వంటి దేశం నలుమూలల నుండి బంగారు నగర వర్తకులు అత్యాధునిక డిజైన్లతో వివిధ రకాల మోడల్స్‌తో నగలను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. బంగారు గాజులు, ఉంగరాలు, నెక్లెస్‌లు, ఇయర్ రింగ్స్, పెండెంట్స్, బ్రైడల్ కలెక్షన్స్, మెన్స్ కలెక్షన్స్, చైన్స్‌చ ఇతర ఆభరణాలు కొనుగోలు చేయుటకు ఈప్రదర్శన మంచి అవకాశం అన్నారు. ఈకార్యక్రమంలో మిడ్‌టౌన్ ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రెసిడెంట్ హరితా చౌదరి, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ప్రెసిడెంట్ వి.సరోజ, వాణీ మనోహరి, పాల్గొన్నారు.



భూహక్కు చట్టం రద్దు కోరుతూ నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాష్ట్ర ప్రభుత్వం రైతులు, ప్రజల హక్కులను హరిస్తూ తీసుకువచ్చిన భూహక్కు చట్టం27/22ను తక్షణమే రద్దు చేయాలని అవనిగడ్డ బారోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. శుక్రవారం అవనిగడ్డ సబ్ కోర్టు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సనక రఘురాం ప్రసాద్ మాట్లాడుతూ ఈ చట్టానికి వ్యతిరేకంగా డిసెంబర్ 23 నుండి నిరసన తెలుపుతున్నా మని, దీనిని ఫిబ్రవరి 7వ తేదీ వరకు నిరవధి కంగా కొనసాగించేందుకు బార్ అసోసియేషన్ తీర్మానించినట్లు చెప్పారు. దీంతో శుక్రవారం నిరసన ప్రదర్శన చేయడంతో పాటు ప్రజలను రైతుల కు నష్టదాయకంగా తయారైన ఈ చట్టంపై చైతన్యం చేసే విధంగా కార్యక్రమాలను రూపొందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తిమ్మన సుబ్బారావు, ఉపాధ్యక్షులు రాయపూడి వేణుగోపాలరావు, సీనియర్ న్యాయవాదులు మత్తి వెంకటేశ్వరరావు పరుచూరి రాఘవేంద్రరావు అందే శ్రీరామకష్ణమూర్తి, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, ఇమ్మడిశెట్టి లక్ష్మీనారాయణ ,బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రకటన అభినందనీయం : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వైసిపి ప్రభుత్వం ప్రజలకు హాని చేసేలా తీసుకువచ్చిన నూతన భూ హక్కు చట్టాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు రద్దు చేస్తామనడం అభినందనీయమని టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పుప్పాల ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం భూ కబ్జాల కోసం నూతన భూ హక్కు చట్టాన్ని తీసుకొచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూ హక్కు చట్టంపై ఉద్యమం చేస్తుంటే వైసీపీ ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా ఉండటం దుర్మార్గమన్నారు. గుడివాడలో జరిగిన చంద్రబాబు సభలో అధికారంలోకి రాగానే భూ హక్కు చట్టాన్ని రద్దు చేస్తామని చెప్పడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో మాదివాడ వెంకట నరసింహారావు, పి.వి.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'గుంటూరు కారం'లో విలన్ల పేర్లు తొలగించాలి

ప్రజాశక్తి-గుడివాడ: త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన గుంటూరు కారం సినిమాలో ముఖ్య విలన్ పాత్రధారుల పేర్లను వెంటనే తొలగించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. గుడివాడ సిఐటియు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య విలన్ పాత్రలను కార్ల్ మార్క్స్, లెనిన్ పేర్లతో గుంటూరు కారం సినిమాను తెరకెక్కించడం జరిగిందన్నారు. భారతదేశ ప్రజల ఖ్యాతిని, స్వాతంత్ర సంగ్రామంలో కృషి చేసిన వీర యోధుల్ని జ్ఞాపకం చేసుకుంటూ పుస్తకాన్ని రాశారన్నారు. లెనిన్, కార్ల్‌మార్క్స్ సిద్ధాంతాలను ప్రపంచ వ్యాప్తంగా పరిచయం చేసి ప్రజలను చైతన్యం చేశారని, అటువంటి వ్యక్తుల్ని నేడు ఈ చిత్రంలో తక్కువ చేసి చూపించడం జరిగిందన్నారు. దీన్ని ప్రజాసంఘాలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. తక్షణమే వారి పేర్లను సినిమా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్.సమీర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు రేపాని కొండ, చల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముత్యప్రసాద్


నియామకపత్రం అందుకుంటున్న ప్రసాద్

ప్రజాశక్తి - తిరువూరు : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా తిరువూరు ఆర్యవైశ్య పెద్దలు, పూర్వపు కృష్ణా జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కంచర్ల ముత్య ప్రసాద్ నియమితుల య్యారు. ఈ మేరకు ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెంలో గురువారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో 2023-2025 సంవత్సరాల పదవీ కాలానికి ముత్యప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన అధికారిక పత్రాన్ని మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామసత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమవరపు సత్యనారాయణ, నాయకులు బొడ్డు ప్రకాశరావు, తిరువూరు వెంకటా చలస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అనుమోలు ముత్తారావు పాల్గొన్నారు.

దుర్గగుడి హుండీ ఆదాయం రూ. 1.38 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి మహామండపం ఆరవ అంతస్తులో దుర్గమ్మ హుండీల లెక్కింపు కార్యక్రమం రెండవ రోజు శుక్రవారం కూడా జరిగింది. నగదు రూ. 1,38,15,854లు, బంగారం 78 గ్రాములు, వెండి 8 కేజీల 425 గ్రాములు భక్తులు కానుకల రూపంలో సమర్పించారు. అయితే ఈనెల 18వ తేదీన హుండీల లెక్కించగా నగదు: రూ. 2,70,48,680లు, బంగారం: 280 గ్రాములు, వెండి: 18 కేజీలు భక్తులు హుండీల ద్వారా సమర్పించారు. అయితే 18, 19 తేదీలలో హుండీలను లెక్కింపులో (11 రోజులకు) గాను నగదు: రూ. 4,08,64,534 లు, బంగారం: 358 గ్రాములు, వెండి: 26 కేజీల 425 గ్రాములు భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు. శుక్రవారం హుండీ లెక్కింపును ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు , పాలకమండలి సభ్యులు, సహాయ కార్యనిర్వాహణాధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్‌పీఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది, భవానీ సేవా దారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగన్‌పై హత్యాయత్నం కేసులో కుట్రలను తిప్పికొట్టాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎన్నికలు రాబోతున్న ఈ సమయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని చూపెట్టి దళితుడైన శ్రీనును హింసిస్తున్నారుని, దళితులను మరోసారి మోసం చేసేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని టిడిపి పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ విమర్శించారు. శుక్రవారం చిట్టినగర్ సెంటర్‌లో 49వ డివిజన్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం బేగ్ మాట్లాడుతూ దళితుడి జీవితాన్ని పణంగా పెట్టి జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ ప్రయోజనం నెరవేర్చుకున్నాడని, ఇప్పుడు కోర్టుకు హాజరవ్వకుండా దళిత యువకుడైన శ్రీనుని శాశ్వతంగా జైల్లోనే ఉంచే కుట్ర చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు ఎర్ర రామారావు, ప్రధాన కార్యదర్శి బడుగు వెం కన్న, కొలగని అశోక్, జిల్లా అధికార ప్రతినిధి ఎం.రాజు, పాల్గొన్నారు.

క్రీడలతో మంచి భవిష్యత్తు


విస్సన్నపేటలో ఆడిన క్రీడాకారులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: విద్యార్థులకు చదువు, క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అన్నారు. గురువారం రాత్రి మండలంలోని చిల్లకల్లు ఎస్సీ కాలనీలో గ్రామ వైసిపి నాయకులు కారుపాటి జీవరత్నం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను పాల్గొని బహుమతులను అందజేశారు. **విస్సన్నపేట :** మండలస్థాయి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలను విస్సన్నపేటలో శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలో తాతకుంట్ల గ్రామ విజేతగా నిలవటంతో ఎంపిడిఒ వెంకటరమణ అభినందించారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, పీడీ రమేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. తెల్లవారి పల్లి గ్రామంలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్ ఆటను తెల్లవారి పల్లిలో ఎంపిడిఒ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది జగదీష్ ఇఒపిఆర్‌డి సురేష్, పీడీ రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

హెల్త్ డైరెక్టర్‌కు పారా మెడికల్ అసోసియేషన్ వినతి


వినతిపత్రం అందజేస్తున్న పారా మెడికల్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి - భవానీపురం : ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖలో పారా మెడికల్ సిబ్బందిగా కాంట్రాక్టు పద్ధతిన గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఏపి కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సర్వీస్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. మణికాంత్, కోశాధికారి యస్.రమేష్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం గొల్లపూడిలోని హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతిని తన ఛాంబర్‌లో కలిసిన ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్.మణికాంత్, ప్రధాన కార్యదర్శి ఎల్. కరుణాకర్ రెడ్డి తదితరులు కలిసి ఆమెకు వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తమను రెగ్యులర్ చేసేందుకు జిఓ నెం.114 విడుదల చేశారని తెలిపారు. సిఎం 60 రోజులలోపు రెగ్యులర్ ప్రక్రియ పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినా కూడా అధికారుల సమన్వయ లోపంతో ఈ తమకు న్యాయమ జరగలేదని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే వంద శాతం జీతం కోసం 2022 సెప్టెంబర్ 14వ తేదీన ప్రభుత్వం వారు విడుదల చేసిన జిఓ నెం 167కు సంబంధించిన జిఓ అమలుపరచడానికి వివిధ హెచ్ఓడిల నుండి వివరాలు అడిగి వున్నారు. అయితే ఇప్పటివరకూ డిహెచ్‌సిఎఫ్‌డబ్ల్యూ, డిఎంఈ నుండి పూర్తిస్థాయి వివరాలు ప్రభుత్వానికి చేరినా కానీ సెకండరీ హెల్త్ వారి నుండి సమాచారం రాకపోవడం వల్ల మిగిలిన హెచ్ఓడిల వారు వివరాలు ఇచ్చి ఉన్నా గానీ జిఓ నెం 167లో ఉన్న 4,300 మందికి పూర్తిగా జీతం రాకపోవటంతో ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు వారికి పంపి మాకు వంద శాతం జీతం ఇప్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యల్. కరుణాకర రెడ్డి, సభ్యులు బి. రవికుమార్, గిరిబాబు, యం. సుధాకర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కలకలం


ప్రకాశం బ్యారేజి 58వ ఖానా వద్ద పడివున్న గంజాయి ప్యాకెట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నడిబొడ్డున గంజాయి కలకలం రేపింది. ప్రకాశం బ్యారేజీపై రెండు గంజాయి బాక్సులు పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. వన్‌టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వాటిని స్వాధీనం చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. గుంటూరు జిల్లా నుంచి విజయవాడ వైపుకు వస్తున్న నేపథ్యంలో ప్రకాశం బ్యారేజి 58వ ఖానా వద్ద నడి రోడ్డుపై గంజాయి ప్యాకెట్లు పడిపోవడం చూసి స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శుక్రవారం గుంటూరు జిల్లా వైపు నుండి విజయవాడ వైపుకు వస్తూ ప్రకాశం బ్యారేజి 58వ ఖానా వద్ద నాలుగు కేజీల విలువైన రెండు అట్టపెట్టెలు పడి వున్నాయి. ఏదైనా వాహనం నుంచి తరలిస్తుండగా జారిపోడి పోయాయా లేక అంబేద్కర్ స్మృతివనం ప్రారంభించటానికి ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో ప్రకాశం బ్యారేజిపై పోలీసు బందోబస్తు ముమ్మరంగా ఉండటంతో గంజాయిని తరలిస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు భయపడి ప్రకాశం బ్యారేజిపై పడవేశారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం పోలీసులకు సమాచారం అందటంతో సంఘ టనా స్థలానికి చేరుకున్న వన్‌టౌన్ పోలీసులు గంజాయి కలిగిన రెండు బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై విచారణ చేపట్టినట్లు వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డి తెలిపారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు


ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఫెర్రీ రామాలయం వీధిలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదాన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి సైకం శిరీష, ద్వితీయ బహుమతి నడకుదుటి శ్రీదేవి, తతీయ బహుమతి వల్లభనేని నాగలక్ష్మి లెమన్ ఆండ్ స్పూన్ ఆటలో ప్రథమ నడకుదుటి బ్రాహ్మణి, ద్వితీయ లంకే సుబ్రహ్మణ్యేశ్వరీ, తతీయ మోపిదేవి విజయలక్ష్మి బహుమతులు అందుకున్నారు.రన్నింగ్ పోటీలో ప్రథమ వల్లభనేని సాయి, ద్వితీయ నాగిడి హారిష్ తతీయ మోపిదేవి నవనీత్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు బి.రామసీతా, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్ష కార్యదర్శులు కె.బేబీ సరోజినీ, ఎల్.పార్వతీ, సీనియర్ ఐద్వా మహిళా సంఘం నాయకురాలు చింతా రేణుకా, స్థానిక ఐద్వా మహిళా సంఘం నాయకులు శ్రీదేవి నాగ కనక లక్ష్మి సాయి విజయలక్ష్మి , డివైఎఫ్ఐ ఇబ్రహీంపట్నం నాయకులు కృష్ణా రాయలు, భారత్, వెంకట్ పాల్గొన్నారు.

బకాయిల చెల్లింపుల్లో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి మైలవరం : పిఆర్సి, పిఎఫ్, డి ఏ బకాయిలు సకాలంలో చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె.గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై చిన్నచూపు చూస్తుందని ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం తిరుపతిరావు, వి వసంతరావు, సహాధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కోశాధికారి రామకష్ణ, బాలాజీ, పామర్తి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.


జగ్గయ్యపేటలో ఆందోళన చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ నిరసనల్లో నేతలు


మైలవరంలో మూతికి నల్లరిబ్బన్లతో నిరసన

జగ్గయ్యపేట: యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు పిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవులు, పిఆర్సి డిఏ అరియర్లు, మెడికల్ రీ-ఇంబర్స్మెంట్ బిల్లులు, పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్‌కి సంబంధించిన రెమ్యూనరేషన్ తదితర ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లిం చాలని డిమాండ్ చేస్తూ, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల యుటిఎఫ్ ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణ మున్సిపల్ సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు నోటికి నల్ల రిబ్బన్‌కట్టుకుని మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు యం.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి షేక్ హుస్సేన్ సాహెబ్, జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.పల్లవి, జి ముక్తేశ్వరరావు, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.పాల్గొన్నారు.


క్యూ లైనులో వేచివున్న యాత్రికులు

యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి శుక్రవారం సందర్భంగా అమ్మవారి దర్శనార్థం యాత్రికులు విశేషంగా విచ్చేశారు. రద్దీ దష్ట్యా ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లును చేశారు. ఇఒ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు పర్య వేక్షించారు. ఆర్జిత సేవల్లో పాల్గొని, శ్రీ అమ్మవారిని, స్వామివారిని దర్శించుకున్నారు.

దేవినేని ఉమా నిరసన

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: వైసిపి ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దమనకాండకు నిరసనగా టిడిపి నేత మాజీ మంత్రి దేవినేని ఉమా, టిడిపి శ్రేణులు ఎస్సీ సెల్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయం నుండి ఏ కాలనీ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కోడి కత్తి శ్రీనుకు న్యాయం చేయాలి దళితులపై ధమనకాండ ఆపాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని సైకో పాలనలో దళితులపై దాడి జరగని రోజు లేదన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిన వైసిపి నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి వత్సవాయి : మక్కపేట లో గ్రామ సర్పంచి గుడేటి సారమ్మ అంబేద్కర్ విగ్రహానిక పూల మాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద సంఖ్యలో యువకులు, మహిళలు, కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు. వివిధ గ్రామాల నుండి వైయస్సార్ సిపి నాయకులు సారధ్యంలో భారీగా తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పోలంపల్లి సొసైటీ అధ్యక్షులు కాటేపల్లి రవికుమార్, జడ్పిటిసి ఏసు పోగు దేవమణి శ్రీనివాసరావు, రైస్ ఎంపీపీ కోలిక పోగు వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, తదితరులున్నారు. **విస్సన్నపేట :** స్థానిక అంబేద్కర్ బొమ్మకు పాలాభిషేకం చేసి అనంతరం బాబు జగజ్జీవనరావ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి వైసిపి జెండా ఊపి బస్సులను వైసిపి నాయకులు మద్దిరెడ్డి సూర్య నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు నెక్కలకు కుటుంబరావు, సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు, తరలివెళ్లారు.

అంబేద్కర్ చిత్రపటాల వద్ద నిరసన

39వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తల పట్ల మొండి వైఖరి విడనాడి వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారానికి 39వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెకు సంఘీభావం తెలిపిన మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వేతనాలు చెల్లించాలని అడుగుతున్నారు తప్ప గొంతెమ్మ కోర్కెలు ఏమి అడగడం లేదన్నారు. తొలుత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నిరవధిక సమ్మెలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రమాదేవి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యునియన్ మచిలీపట్నం సెక్టార్ అధ్యక్ష ,కార్యదర్శులు నాంచారమ్మ, పి.రెజీనా రాణి, మరియు కె.లక్ష్మి ,సుజాత, సౌజన్య, విటలేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ** : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం 39వ రోజు అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం ఇచ్చి నిరసన తెలిపారు. ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సమ్మె కొనసాగిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి సీతా లంక వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం పురవీధులలో మహా ప్రదర్శన చేశారు వీరికి జిల్లా కౌలు రైతుల సంఘం నాయకులు వాక రామచంద్ర రావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బండి ఆదిశేషు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నిర్మల జ్యోతి, ప్రాజెక్ట్ ఏరియా నాయకులు ఏ నాగమణి, గాదె సుశీల, కె పాములమ్మ, కాశీ హంస, కే విజయ రాణి, ఎం సుధారాణి తదితరులు పాల్గొని నిరసన నిర్వహించారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలు అమలు చేయాలని అఖిలభారత మహిళా సంఘం ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి. కీర్తి అన్నారు. శుక్రవారం ఉయ్యూరు పట్టణంలో ఐదో వార్డులో అంగన్వాడి సమ్మెకు మద్దతుగా సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నిమ్మది నాగమణి, నాయకురాలు వీరమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడులో అంగన్‌వాడీలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నిరసన తెలిపారు.


బందరులో మాట్లాడుతున్న మాదాల వెంకటేశ్వరరావు

తెలుగుదేశం పార్టీ తెలుగు యువత కృష్ణా జిల్లా అధ్యక్షులు దండమూడి చౌదరి పాల్గొని మద్దతు తెలిపారు. డాక్యుమెంట్ రైటర్ అధ్యక్షులు తుమ్మలపల్లి హరికృష్ణ, కంకిపాడు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు చలవాది రాజా, వణుకూరు విక్రం, తెలుగు మహిళా నాయకురాలు శివ పార్వతి తదితరులు తెలుగుదేశం పార్టీ తరపున మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి, సెక్టార్ లీడర్ రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లిలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు గోపి లక్ష్మి, హిటలేశ్వరి, పార్వతి, కమల, గీత నాగేంద్ర కుమారి, శ్రీదేవి, సామ్రాజ్యం, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి లంకదాసు అజయ్ ఘోష్ పాల్గొన్నారు **ప్రజాశక్తి, గుడివాడ రూరల్**: గుడివాడలో అంగన్‌వాడీలు ర్యాలీగా వెళ్లి రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సిపిఎం కార్యాదర్శి ఆర్‌సిపి రెడ్డి, గుడ్లవల్లేరు కార్యదర్శి బివి శ్రీనివాస్, ఐద్వా నాయకురాలు రజని, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు సమీర్, కొండ, యూనియన్ అధ్యక్షురాలు యెండూరి గీత, కార్యదర్శి తూమేటి వాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి -మొవ్వ** : మొవ్వ మండలంలో అంగన్‌వాడీలు నినాదాలు చేస్తూ ప్రదర్శనగా జేజే నగర్ చేరుకొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలకు వినతిపత్రం అందించి యధావిధిగా సమ్మె కొనసాగించారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు చేబ్రోలు బసవపూర్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా తదితరులు సంఘీభావం తెలిపారు. ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు విజయలక్ష్మీ, రాజారత్నం, కోశాధికారి గంగాభవాని పాల్గొన్నారు. **పామర్రు** : పామర్రులో సమ్మె శిబిరాన్ని కె.ఉమారాణి, రత్నశ్రీ ప్రారంభించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి, ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు. ఓ.గంగాధర్, పద్మజా, చిన్నారి, రాజేశ్వరి, కె.నాగభూషణ పాల్గొన్నారు.


అవనిగడ్డలో...


బంటుమిల్లిలో..


కంకిపాడులో...


మొవ్వలో...



పామర్రులో..


ఉయ్యూరులో..

తానా కార్యదర్శిగా రాజా నియామకం పట్ల హర్షం



ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) కార్యదర్శి పదవికి కసుకుర్తి రాజాను ఇటీవల అమెరికాలో జరిగిన తానా మహాసభల్లో ఎన్నుకున్నారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో జన్మించిన కసుకుర్తి రాజా విద్యాభ్యాసం కోసం అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. తానా కో-ఆర్డినేటర్గా తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు తెలుగు విద్యార్థులకు విదేశంలో అవసరమైన సహకారానందించారు. తానా కార్యదర్శిగా ఎన్నికైన నేపథ్యంలో నిధుల వ్యవహారాల్లో పారదర్శకంగా వ్యవహరిం చడంతో పాటు తెలుగురాష్ట్రాల్లోని ప్రజలకు అవసరమైన సేవలను మరింత విస్తృతం చేస్తానని ఆయన ఫోన్లో తెలిపారు. కసుకుర్తి రాజా తానా కార్యదర్శిగా ఎన్నికవడం పట్ల పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్, కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ పిల్ల అనిత, ఎంపీటీసీ సూర్యనారాయణ, వీరవల్లి గ్రామస్తులు, ఆయన మిత్రబందం హర్షం వ్యక్తం చేశారు.

చంద్రబాబు సభ విజయవంతంతో వైసిపి నేతల్లో వణుకు : కొల్లు



ప్రజాశక్తి కల్కక్టరేట్ (కృష్ణా) : గుడివాడలో గురువారం నిర్వహించిన నారా చంద్రబాబు రా కదలిరా సభ విజయవంతం అవడంతో వైసీపీ నేతల్లో వణుకు మొదలైందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం రవీంద్ర నివాసంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఆనికి గుడివాడ సభే ఉదాహరణ అన్నారు. కొడాలి నాని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని చంద్రబాబు , ఎన్టీఆర్ భిక్ష మీద రాజకీయలోకి వచ్చి నేడు వారి కుటుంబాన్ని దూషించడం మంచిపద్ధతికాదని హితవు పలికారు. తులసివనం లాంటి తెలుగుదేశం పార్టీలో ఒక గంజాయి మొక్కె పెరిగాడని కొడాలి నానిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అలాగే కేశినేని నాని పిచ్చిపిచ్చి వాగుడు వాగుతున్నారన్నారు. గతంలో గెలిచిన వైసిపి ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ అవినీతితో జిల్లాను సర్వనాశనం చేశారని ఆరోపించారు. బందరు పోర్టు నిర్మాణం పేరుతో అక్కడ తవ్విన మట్టిని స్థానిక శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య ,అతని కొడుకు అమ్ముకుంటున్నారని విమర్శించారు.

మిల్లర్లు ధాన్యాన్ని కొనాలి : జెసి

ప్రజాశక్తి-పమిడిముక్కల : ధాన్యాన్ని మిల్లర్ల యాజమానులు కొనుగోలు చేసి రైతులకు మేలు చేయాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. శుక్రవారం పమిడి ముక్కల మండలంలోని తాడంకి, గురజాడ, కపిలేశ్వరపురం గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొంటుందని రైతులకు హామీ ఇచ్చారు. తుపాను వల్ల ధాన్యం తడిసిందని రైతులు ఆమెకు వివరించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కౌలు రైతులు కోరారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జెసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డిఓ రాజు, తాసిల్దార్ రాజ్యలక్ష్మి, వ్యవసాయాధికారి గణేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


వివరాలు తెలుసుకుంటున్న జెసి గీతాంజలి శర్మ

సమాజాన్ని జాగృతం చేసిన యోగి వేమన : జెసి

ప్రజాశక్తి కల్కక్టరేట్(కృష్ణా) : తేట తెలుగు పదాలతో సామాన్యులకు సైతం సులువుగా అర్థమయ్యే రీతిలో శతకాల ద్వారా సమాజాన్ని జాగృతం చేసిన ప్రజాకవి యోగి వేమన అని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ కొనియాడారు .శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మహకవి వేమన జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జెసి గీతాంజలి శర్మ ముఖ్య అతిథిగా హాజరై వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకానికి నీతి అంటే ఇది అని నేర్పి చూపిన గొప్ప ఆదర్శకవి యోగి వేమన అని అన్నారు. 16వ శతాబ్దంలోనే సమాజ కట్టుబాట్లు, మనిషి ప్రవర్తనలోని



లోటుపాట్లను నాలుగే నాలుగు వచనాలు ఉపయోగించి సులువైన పద్యాల ద్వారా సూటిగా ప్రశ్నించిన గొప్ప కవి వేమన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, కలెక్టరేట్ కార్య నిర్వాహణాధికారిణి రాధికా, సిబ్బంది పాల్గొన్నారు.

సురేష్‌బాబుకు సీటివ్వాలని డిమాండ్

ప్రజాశక్తి ఉయ్యూరు : వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా ఉన్న పడమటి సురేష్ బాబుకు పెనమలూరు వైసీపీ సీటివ్వాలని బీసీ సాధికార సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు పామర్తి జయప్రకాష్ డిమాండ్ చేశా రు. ఉయ్యూరులో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెనమలూరు ఎమ్మెల్యేగా ఉన్న కేపీ సారథి పార్టీ మారుతున్నాడన్న వార్తల నేపధ్యంలో పెడన ఎమ్మెల్యే జోగి రమేశ్ను పెనమలూరు ఇన్చార్జ్‌గా నియమించడం సరికాదన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అండగా ఉంటూ స్వచ్ఛంద సంస్థ స్థాపించి సేవాకార్యక్రమాలు చేస్తూ ప్రజా నాయకునిగా పేరు గడించి పార్టీని బలోపేతం చేసిన సురేశ్ బాబును విస్మరించి జోగి రమేశ్ను అభ్యర్థిగా ప్రకటించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : మల్లంపల్లి ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు మల్లంపల్లి వెంకట్రావు తండ్రి పిచ్చియ్య 104వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు శుక్రవారం రొట్టెలు, పండ్లు, మాస్కులను పార్థకృష్ణదొర చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లంపల్లి వెంకట్రావు మాట్లాడుతూ తన తండ్రి పోస్టుమెన్‌గా పని చేశారని,అయన జ్ఞాపకార్థం ఇలాంటి సేవా చేయడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, తోట త్రిమూర్తులు, టిఎన్‌వి సాంబశివరావు, సాయిగంగాప్రసాద్, ఉజ్వల్‌తేజ్, హసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.







సిపిఐ సీనియర్ నాయకురాలు ఠాగూర్ లక్ష్మి మృతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 38వ డివిజన్ కుమ్మరిపాలెంకు చెందిన సిపిఐ సీనియర్ నాయకురాలు ఠాగూర్ లక్ష్మి (80) గురువారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. ఆమెకు కుమారుడు ఠాగూర్ అజయ్ వర్మ ఉన్నారు. ఆయన జనసేన పార్టీలో క్రియాశీల సభ్యులుగా పనిచేస్తున్నారు. ఠాగూర్ లక్ష్మి సుమారు 60 ఏళ్లుగా సిపిఐ, ఎపి మహిళా సమాఖ్య ఉద్యమాల్లో పాలుపంచుకున్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, ఎపి మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవానీ తదితరులు శుక్రవారం లక్ష్మి భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇంకా పలువురు సిపిఐ, ఐద్వా నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



కులగణనలో మేయర్ భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగరపాలక సంస్థ ప్రథమ పౌరురాలు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనలో భాగస్వాములయ్యారు. ఈనెల 19 నుండి కులగణన ప్రారంభించిన సందర్భంగా 46వ డివిజన్ సచివాలయం పరిధిలో ప్రారంభించిన కులగణనలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కులగణనలో ప్రజలంతా పాల్గొనాలని కోరారు. దరూ ప్రతి సచివాలయంలో నిర్వహించే సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. ఈ కార్యక్రమం జనవరి 28 జనవరి వరకు జరుగుతుందని తెలిపారు. ప్రతి సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సర్వే ద్వారా కులగణన చేస్తారని తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.P. 42 / 2022

Between:
Sri Munagavalasa Srikanth Bhagirath Patnaik . . . Petitioner
And:
Smt Bondala Nagaveni and others . . . Respondents

NOTICE TO THE RESPONDENTS:

13. Desaboina Sankar Rao, (Team leader to R14 to 22) Father's name not known, Hindu, Aged about 34 years, D.No.26-12-14/2, Roy Nagar, Gannavaram, Krishna District-521 101, Mobile No.9618927837 e-mail ad sankara.rao4789@gmail.com
14. Desaboina Likhitha, Husband's name not known, Hindu, Aged about 32 years, C/o Desaboina Sankar Rao D.No.26-12-14/2, Roy Nagar, Gannavaram, Krishna District-521 101.
15. Lakkanboina Rama Koteswasra Rao, Father's name not known, Hindu, Aged about 32 years, C/o Desaboina Sankar Rao D.No.26-12-14/2 Roy Nagar, Gannavaram, Krishna District-521 101.
16. Gurram Kishore, Husband's name not known, Hindu, Aged about 33 years, C/o Desaboina Sankar Rao D.No.26-12-14/2, Roy Nagar, Gannavaram, Krishna District-521 101.
17. Tummala Giris, Father's name not known, Hindu, Aged about 31 years, C/o Desaboina Sankar Rao D.No.26-12-14/2, Roy Nagar, Gannavaram, Krishna District-521 101.
18. Desaboina Nagamani, Husband's name not known, Hindu, Aged about 32 years, C/o Desaboina Sankar Rao D.No.26-12-14/2, Roy Nagar, Gannavaram, Krishna District-521 101.
19. Parella Abhimanyu, Father's name not known, Hindu, Aged about 39 years, C/o Desaboina Sankar Rao D.No.26-12-14/2, Roy Nagar, Gannavaram, Krishna District-521 101.
20. Manimela Srikrishna, Father's name not known, Hindu, Aged about 31 years, C/o Desaboina Sankar Rao D.No.26-12-14/2, Roy Nagar, Gannavaram, Krishna District-521 101.
21. Nadigama Praveen Kumar, Father's name not known, Hindu, Aged about 35 years, C/o Desaboina Sankar Rao D.No.26-12-14/2, Roy Nagar, Gannavaram, Krishna District-521 101.
22. Venkata Siva Reddy Sangu, Father's name not known, Hindu, Aged about 32 years, C/o Desaboina Sankar Rao D.No.26-12-14/2, Roy Nagar, Gannavaram, Krishna District-521 101,

Please take notice that the above IP filed by the Petitioner against Respondents seeking adjudicate him as insolvent which stands posted to **05-02-2024** for your appearance. You should appear before the above court at **10-30 A.M** failing which the above matter would be decided in your absence.

(BY ORDER OF HONOURABLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM)
S.V.PRASAD
Advocate, Balayya Sastry Layout
Seethammadhar, Visakahpatnam-13.
Cell : 9848561109, 9059033344

పాస్‌పోర్ట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, చందర్లపాడు మండలం పాత బెల్లంకొండ వారి పాలెం గ్రామ కాపురస్థులు వడ్లమూడి సతీష్ బాబుకు చెందిన పాస్ పోర్ట్ పోయినది. పాస్ పోర్ట్ నెం. **P 5277738** జిరాక్స్ నిమిత్తము ఇంటి నుండి నందిగామ గాంధీ సెంటర్ కు బైక్ పై వస్తుండగా, మార్గ మధ్య లో పాస్ పోర్ట్ జారి పోయినది. సదరు పాస్ పోర్ట్ దొరికిన వారు Cell No. 87127 32791 సెల్ నెంబరుకు ఫోన్ చేసి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

IN THE HONOURABLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.P. 42/2022

Between:
Sri Munagavalasa Srikanth Bhagirath Patnaik . . . Petitioner
And:
Smt Bondala Nagaveni and others . . . Respondents

NOTICE TO THE RESPONDENTS:

24. Chukka Deepak, Father's name not known, Hindu, Aged about 40 years, C/o Atchyuta Sudhakar, D.No.33-19-26, Sai Balaji Complex, Opposite Street to Shiridi Sai Temple, Labbipeta, Vijayawada-520 010.
25. Thirumanagiri Sasikanth, Father's name not known, Hindu, Aged about 30 years, C/o Atchyuta Sudhakar, D.No.33-19-26, Sai Balaji Complex, Opposite Street to Shiridi Sai Temple, Labbipeta, Vijayawada-520 010.
26. Thirumanagiri Renuka Devi, Husband's name not known, Hindu, Aged about 32 years, C/o Atchyuta Sudhakar, D.No.33-19- 26, Sai Balaji Complex, Opposite Street to Shiridi Sai Temple, Labbipeta, Vijayawada-520 010.
27. Atchyuta Naga Sowjanya, Husband's name not known, Hindu, Aged about 35 years, C/o Atchyuta Sudhakar, D.No.33-19-26, Sai Balaji Complex, Opposite Street to Shiridi Sai Temple, Labbipeta, Vijayawada-520 010.
28. Tummla Srinivasa Rao, Father's name not known, Hindu, Aged about 38 years, C/o Atchyuta Sudhakar, D.No.33-19-26, Sai Balaji Complex, Opposite Street to Shiridi Sai Temple, Labbipeta, Vijayawada-520 010.
29. Manoj Kumar, Father's name not known, Hindu, Aged about 39 years, C/o Atchyuta Sudhakar, D.No.33-19-26, Sai Balaji Complex, Opposite Street to Shiridi Sai Temple, Labbipeta, Vijayawada-520 010.
30. Venu Tirumanagiri, Father's name not known, Hindu, Aged about 32 years, C/o Atchyuta Sudhakar, D. No.33-19-26, Sai Balaji Complex, Opposite Street to Shiridi Sai Temple, Labbipeta, Vijayawada-520 010.
50. Anasuri Lakshmi Supraja, Husband's name not known, Hindu, Aged about 30 years, C/o Sailaja Sannikanti, D.No.33-9-20, Labbipeta, Vijayawada-520 010, Mobile No.9063383813, e-mail ad supraja.7399@gmail.com
51. Ediga Aparnadevi, Husband's name not known, Hindu, Aged about 33 years, C/o Sailaja Sannikanti, D.No.33-9-20, Labbipeta, Vijayawada-520 010, Mobile No.9390307020, e-mail ad edigaaparnadevi@gmail.com
52. Karimi Pushpavathi, Husband's name not known, Hindu, Aged about 30 years, C/o Sailaja Sannikanti, D.No. 33-9-20, Labbipeta, Vijayawada-520 010, Mobile No.9059831996, e-mail ad pushpakarimi1996@gmail.com
53. Guddati Madhavi, Husband's name not known, Hindu, Aged about 31 years, C/o Sailaja Sannikanti, D.No.33-9-20, Labbipeta, Vijayawada-520 010. E-mail ad madhaviguddathi@gmail.com Mobile No.9030020886.
54. Karri Prasad Father's name not known, Hindu, Aged about 38 years, C/o Sailaja Sannikanti, D.No.33-9-20, Labbipeta, Vijayawada- 520 010, e- mail ad saiprasad988522@gmail.com Moble No.9885223696,
55. Chulangi Lakshmi Durga, Husband's name not known, Hindu, Aged about 35 years, C/o Sailaja Sannikanti, D.No.33-9-20, Labbipeta, Vijayawada-520 010, Mobile No.9912443639, e-mail ad chollangilakshmidurga@gmail.com
56. Rapaka Lakshmi, Husband's name not known, Hindu, Aged about 35 years, C/o Sailaja Sannikanti, D.No.33-9-20, 9-20, Labbipeta, Vijayawada-520 010, Mobile No.9052440481, e-mail ad lakshmirapaka2000@gmail.com
57. Appalabhaktula Lakshmanachari, Father's name not known, Hindu, Aged about 40 years, C/o Sailaja Sannikanti, D. No. 33-9-20, Labbipeta, Vijayawada-520 010, Mobile No.9177690889, e-mail ad achari030@gmail.com
58. Ch.Sindhu, Husband's name not known, Hindu, Aged about 33 years, C/o Sailaja Sannikanti, D.No.33-9-20, Labbipeta, Vijayawada- 520 010, Mobile No.8985743124.
59. V.Upendra Parashar, Father's name not known, Hindu, Aged about 35 years, C/o Sailaja Sannikanti, D.No.33-9-20, Vijayawada-520 010, Mobile No.8985743124. Labbipeta,
60. Gadamsetti Baby Sarojini,Husband's name not known, Hindu, Aged about 34 years, C/o Sailaja Sannikanti, D.No.33-9-20, Labbipeta, Vijayawada-520 010, Mobile No.8985743124.
61. Sumala Lakshmi, Husband's name not known, Hindu, Aged about 32 years, C/o Sailaja Sannikanti, D.No.33-9-20, Vijayawada-520 010, Mobile 9392499236.

Please take notice that the above IP filed by the Petitioner against Respondents seeking adjudicate him as insolvent which stands posted to 05-02-2024 for your appearance.. You should appear before the above court at 10-30 A.M failing which the above matter would be decided in your absence.

(BY ORDER OF HONOURABLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM)
S.V.PRASAD
Advocate, Balayya Sastry Layout
Seethammadhar, Visakahpatnam-13.
Cell : 9848561109, 9059033344

బహిరంగ ప్రకటన

నా క్లయింటు మరియు కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, కాటూరు గ్రామపంచాయతీ ఏరియాలోని కాకాని నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, రోడ్ నెం.2-121రు కాపురస్తులు కలపాల సంగీతరావు గారి కుమారుడు కలపాల ఇస్సాకు అనువారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా :

నా క్లయింటు ది. 12-01-2024వ తేదీన విక్రయ దస్తావేజు నెం. 4449/2014రు ఒరిజినల్ జిరాక్స్ కాపీలు తీసుకొనుటకుగాను వెళ్లుచుండగా ఉయ్యూరు నగర పంచాయతీ ఏరియాలోని శివాలయం బజారులో ఫొటోస్టాట్ షాపు వద్దకు వెళ్ళి చూసుకొనగా పై తెలిపిన విక్రయ దస్తావేజు నెం. 4449/2014రు ఒరిజినల్ ఎక్కడో జారిపోయినది. నా క్లయింటు మరలా వెనకకు వెళ్ళి చూసినప్పటికి దొరకలేదు. కావున సదరు విక్రయద స్తావేజు నెం. 4449/2014రు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింద తెల్పిన నా అడ్రస్‌కు తెచ్చి ఇవ్వవలసినదిగా తెలియజేయడమైనది.

ఉయ్యూరు.
ది.18-1-2024

ఇట్లు
మాదల ప్రసాదరావు,
న్యాయవాది,
గండిగుంట, ఉయ్యూరు.
సెల్ : 8143793908

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRL. DISTRICT JUDGE) AT KOTHAGUDEM
MATOP NO. 57 OF 2023

Between :
Banoth Jayamma and another .... Claim Petitioners
AND
Chettumala Manikya Rao and others .... Respondents

NOTICE

To,
Siva Koteswara Rao Garnepudi, S/o Jagan Mohan Rao, age adult, Occ: Owner of Lorry No. AP-16/TJ-2479, R/o H.No. 11-44, Ramachandrapuram Village, A-Konduru Mandal, NTR District. (Krishna District)
- Respondent No.2

Please take the notice that the above case is postged for your appearance on 23-01-2024 at about 10-30 AM. As such, you should appear in person or through an advocate, if fails is appear before the Hon□ble court the matter will be decided ex-parte.

By order of the Court

Date : 19-01-2024
Kothagudem

IMMADI RAVI
Advocate for Petitioners,
Kothagudem.

మొదటిపేజీ తరువాయి

ప్రహసనంగా ధాన్యం సేకరణ

ఘంటసాల, దాలిపర్రు నుండి రవాణా చేయడానికి రూ.2 వేల నుంచి రూ.2,500లు, అవనిగడ్డకు రూ.3 వేల వరకు రైతులు ట్రాక్టర్ యజమానులకు కిరాయి చెల్లించాల్సి వస్తోంది. సరైన ప్రమాణాలతో ఆన్‌లైన్‌లో మిల్లులను నమోదు చేయకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. జిల్లా అధికారులు ఈ సమస్యను 15 రోజుల క్రితం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన సమస్య మాత్రం పరిష్కారం కాలేదు.

నత్తనడకన ధాన్యం సేకరణ!

జిల్లాలో 35,816 మంది రైతుల నుంచి 3,23,123 టన్నులు ధాన్యం సేకరించారు. దీనికిగాను రూ.707 కోట్లను రైతులకు చెల్లించాల్సి ఉంది. ఈనెల ఎనిమిదో తేదీ నాటికి రూ.633 కోట్లు చెల్లించారు. మొత్తం జిల్లాలో 10 లక్షల టన్నుల మేర ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా. బిపిటిలు, బహిరంగ మార్కెట్‌లో అమ్ముకునే ధాన్యం పోగా మరో 7 లక్షల టన్నులు సేకరించాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నవంబర్ రెండో వారం నుంచి ధాన్యం సేకరణ మొదలైనా ఇప్పటికి కనీస లక్ష్యంలో సగం కూడా సేకరణ పూర్తవ్వలేదు. ఆర్‌బికెల్లో ఆన్‌లైన్ సమస్యలు, రైస్ మిల్లర్లు ధరలో భారీగా కోతపెట్టడం తదితర కారణాలతో వరి నూర్పిళ్లకు రైతులు వెనుకంజ వేస్తున్నారు.

కిక్కిరిసిన ఎంజి రోడ్డు

వచ్చిన మంత్రులను, ఎంఎల్‌ఎలను, పార్టీ నేతలను పలకరించి, ప్రజలకు అభివాదం చేశారు. అధికార వైసిపికి చెందిన ప్రతి ఎంఎల్‌ఎ లేదా నియోజకవర్గ ఇన్చార్జులకు ఒక్కొక్కరు పది బస్సుల ద్వారా జనాలను తరలించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జనం భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2 వేలకుపైగా ఆర్‌టిసి బస్సులు, ప్రయివేటు విద్యాసంస్థలకు చెందిన బస్సులు, ఇతర వాహనాలు, కార్లు, ఆటోలు, జీపులు, ప్రయివేటు ట్రావెల్స్ ద్వారా ప్రజలు భారీ సంఖ్యలో విచ్చేశారు. ఉమ్మడి కృష్ణా, చుట్టుపక్కల జిల్లాల నుంచే గాక రాష్ట్రవ్యాప్తంగా పోలీసు సిబ్బంది కూడా భారీ సంఖ్యలో వచ్చి బందోబస్తు నిర్వహించారు. ఎక్కడా కూడా నిరసనలు, అలజడులు తలెత్తకుండా ముందస్తుగానే రోప్ పార్టీలు, ఇతర బలగాలు ఎంజి రోడ్డులోని జిల్లా కలెక్టర్ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం (పిడబ్ల్యుడి గ్రౌండ్), మునిసిపల్ స్టేడియం, దాని పరిసర ప్రాంతాల్లో డేగకన్నుతో బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు బస్సులన్నింటినీ జనాన్ని తరలించడానికి వెళ్లడంతో విజయవాడ బస్‌స్టేషన్‌లో సాధారణ ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. గ్రామీణ రూట్లకు బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.





అంబేద్కర్ మ్యూజియాన్ని పరిశీలిస్తున్న సిఎం జగన్

In The Court of the IV Addl. District Judge: Nellore
I.A.No. 37/2023, O.S.No. 6/2023

G.Madhusudhan Rao & Others ...Petitioners
V/s
G.Padmaja & Others ...Respondants

NOTICE TO THE RESPONDANT NO.1 AND NO.2

R1) G.Padmaja W/o G.Kuchel Naidu
R2) G.Krishna Sri Charan S/o G.Kuchel Naidu, Flot No.501, Sriram Raby Villa No.74-2, Electricity Office Road, Ashok Nagar, Vijayawada.

పై కనిన భాగపరిష్కర దావాలో 1,2 రెస్పాండెంటులకు నోటీసు నిమిత్తం తేది. 06.2.2024 ఉదయం 10.30 గం॥లకు పై కనిన 1, 2 రెస్పాండెంటులు పై కనిన కోర్టులో హాజరై సమాదానం చెప్పు కావలసినదిగా కోర్టు వారు వాయిదా వేసియున్నారు. రాని యెడల పరోక్షముగా తీర్మాణించబడును.

వాయిదా తేది. 06.02.2024

పి.ప్రభాకర నాయుడు
అడ్వకేట్, తిరుపతి
బి.బాలేంద్ర సింగ్, అడ్వకేట్, నెం.18, కలన్‌మాస్కో బిల్డింగ్, ఫాతేఖాన్‌పేట్, నెల్లూరు.
సెల్: 9440531347

In The Court of the IV Addl. District Judge: Nellore
O.S.No. 6/2023

Madhusudhan Rao & Others ...Plaintiffs
V/s
Padmaja & Others ...Defendants

SUIT SUMMONS TO THE DEFENDANT NO.1 AND NO.2

1) G.Padmaja W/o G.Kuchel Naidu
2) G.Krishna Sri Charan S/o G.Kuchel aidu, Flot No.501, Sriram Raby Villa o.74-2, Electricity Office Road, Ashok agar, Vijayawada.

కనిన భాగపరిష్కర దావాలో ప్రతివాదులు 1,2లకు వా సమన్లు నిమిత్తం తేది. 06.02.2024 ఉదయం).30 గం॥లకు పై కనిన 1, 2 ప్రతివాదులను పై ఎన కోర్టులో హాజరై సమాదానం చెప్పు వలసినదిగా కోర్టు వారు వాయిదా వేసియున్నారు. ని యెడల పరోక్షముగా తీర్మాణించబడును.

వాయిదా తేది. 06.02.2024

పి.ప్రభాకర నాయుడు
అడ్వకేట్, తిరుపతి
9.బాలేంద్ర సింగ్, అడ్వకేట్, నెం.18, కలన్‌మాస్కో బిల్డింగ్, ఫాతేఖాన్‌పేట్, నెల్లూరు.
సెల్: 9440531347

IN THE COURT OF THE XIV ADDL. DISTRICT JUDGE, AT VIJAYAWADA
G.W.O.P. NO. 102/2023

Between
Manchineni Venkata Naga Lakshmi Sridevi .... Petitioner
AND
to Whom so ever it may concern ... Respondents

పైన పేర్కొన్న G.W.O.P. NO. 102/2023ను మైనరు అయినటువంటి మంచినేని వెంకట నాగరత్న శ్రీహర్షిణి తరఫున గార్డియన్‌గా ఉన్నటువంటి మంచినేని వెంకట నాగలక్ష్మి శ్రీదేవి దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి నందు సదరు మైనరుకు కలిగిన 1/2 షేర్ హక్కులను మార్కెట్ నందు అమ్ముట కొరకు శ్రీ కోర్టువారిని పర్మిషన్‌ను గార్డియన్ మరియు తల్లి అయినటువంటి మంచినేని వెంకట నాగలక్ష్మి శ్రీదేవికి ఇప్పించ వలసినదిగా కోరుతూ పైన పేర్కొన్న G.W.O.P. NO. 102/2023ను దాఖలు చేయడమైనది. ది. 28-2-2024న వాయిదా అయి వున్నది. కావున సదరు G.W.O.P. NO. 102/2023 పైన ఎటువంటి ఆక్షేపణలు గాని అభ్యంతరములు గానీ ఉన్నచో ది. 28-2-2024న శ్రీ కోర్టువారి ముందు ఉదయం 10-30 గం.లకు వ్యక్తిగతంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై వారికి తెలుపవలసినదిగా యావన్మందికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూల్ : An extent of 70 Cents land situated in Velagaleru R.S. No. 239/3, Velagaleru Gram Panchayat, NTR District, G.Konduru Mandalam, Mylavaram S.R.O. Jurisdiction being bounded by :
East : Manchinilla Sambasiva Rao Property South : Manchinilla Venkata Ramaiah Property. West : Molakalapalli Chanti etc. Property North : Garlapati Sridhar Land.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

Vijayawada
Dt. 20-1-2024

K.Jogeswara Rao, B.A., B.L.
Advocate for Petitioner
D.No. 29-1-10,
Seshadri Sastry Street,
Governorpet, Vijayawada-2.
Cell : 93934 34471.

పెరిగిన కోడిగుడ్డు ధరలతో పరేషాన్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మార్కెట్లో కోడిగుడ్డు ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. రోజు రోజుకీ కోడి గుడ్డు భారమవుతుంది. వారం రోజుల్లో డజన్ గుడ్ల ధర ఏకంగా రూ. 96కు చేరింది. దీంతో ఒక్క గుడ్డు రూ. 8 రూపాయలు పలుకుతుంది. కోళ్ల దాణా రేట్లు పెరగడం వలన గుడ్డు రేటు రేటు పెరిగిందని కోళ్ల ఫారం నిర్వాహకులు చెబుతున్నారు. గతంలో కోళ్ల దాణా కిలో 15 నుంచి 17 రూపాయలు ఉండేది.ఇప్పుడు అది రూ. 30 కు చేరుకుంది. డిమాండ్ కు తగ్గట్టు గుడ్ల ఉత్పత్తి లేకపోవడంతో కోడి గుడ్డు ధర పెంచక తప్పడం లేదని అంటున్నారు. మరో వైపు గుడ్ల రవాణా కూడా భారంగా మారిందని, ఇది కూడా గుడ్డు ధర పెరగడానికి కారణమని చెబుతున్నారు. రోజుకు 15 నుంచి 20 వేలు అమ్మకాలు జరుగుతున్నాయని, డిమాండ్ ఇలాగే ఉంటే కోడిగుడ్డు రేటు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తాజాగా, నేడు కోడి గుడ్డు ధరలు భారీగా తగ్గాయి. గన్నవరం డివిజన్లో గత నెలలో ఒక్క గుడ్డు ధర రూ. 5.83 ఉండగా.. డజన్ రూ.69.96 గా ఉండేది. ప్రస్తుతం ఒక్కసారిగా గుడ్డు ధర పెరగడంతో సామాన్యులు ధర వింటే పరేషాన్ చెందుతున్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండాల్సిన గుడ్డు ధరలు పై పైకి పెరుగుతున్నాయని, ఇందులో వ్యాపారుల మాయాజాలం ఉందని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు పెరుగుతున్న ధరలపై పరిశీలన చేసి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని విన్నకోట, కట్టవాని చెరువు సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యాల సాంబయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఎలీషా రావు, వీఆర్వో నాగరాజు, వెలుగు సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు .

నేడు అవనిగడ్డ మండల సమావేశం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో ఎం. మరియా దేవి తెలిపారు. ఎంపీపీ తంగేల సుమతి దేవి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు.

ఘనంగా ఎల్ఐసి జాతీయీకరణ దినోత్సవం



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపుమేరకు, జీవిత బీమా జాతీయీకరణ దినోత్సవాన్ని శుక్రవారం మచిలీపట్నం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీమా రంగాన్ని కాపాడుకుంటామని ఎల్ఐసి ఉద్యోగులు బ్యాడ్జీలు ధరించి ప్రతిజ్ఞ చేసారు. "క్యాండిల్ లైట్" తో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రైవేట్ రంగంలో ఇన్సూరెన్స్ కంపెనీలు చేస్తున్న మోసాలను అరికట్టాలని, ప్రజల సొమ్ముకు భద్రత కల్పించాలనే ధ్యేయంతో జనవరి 19వ తేదిన 1956లో అప్పటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వం 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేస్తూ ఆర్డినెన్స్ జారీచేసిందని గుర్తు చేశారు. అనంతరం 01.09.1956 సెప్టెంబర్ 1న పార్లమెంట్లో ప్రత్యేక చట్టం ద్వారా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ ఐ సి)ను ఏర్పాటుచేసిందన్నారు. ఏర్పడిన నాటినుండి నేటివరకు అనేక సవాళ్ళను ఎదుర్కొని ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకొరకే. అనే లక్ష్యంతో అనేక ప్రజాపయోగ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. పాలసీలు మరియు ప్రీమియం ఆదాయం సేకరణ విషయంలో ఇప్పటికీ ఎల్ ఐ సి దేశంలో అగ్రగామిగా ఉందన్నారు. అద్భుత పనితీరును జాతీయ ఇన్సూరెన్స్ రంగం ప్రదర్శిస్తున్న ప్పటికీ దీనిని బలహీన పరిచే చర్యలకు ప్రభుత్వం పూనుకుంటోందని విమర్శించారు. నియంత్రణాపరమైన మార్పుల పేరుతో కీలకమైన ఆర్థిక రంగంలోకి ఎఫ్డిఐలను అనుమతించటం, ప్రైవేటీకరణ విధానాలను అమలుచేయడం దేశ ఆర్థిక సార్వభౌమత్వానికి చేటు అని, ఇది ఇన్సూరెన్స్ రంగ జాతీయకరణ లక్ష్యాలకు విఘాతం కల్గిస్తుందన్నారు. 'ఎల్ఐసిని పరిరక్షించుకుంటాం' అనే నినాదంతో కూడిన బ్యాడ్జిలు ధరించి ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించటంతో పాటు, ఐసిఇయు ఆధ్వర్యంలో నిర్వహించిన 'క్యాండిల్ లైట్' ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. జె. సుధాకర్, జి. కిషోర్ కుమార్, టి. చంద్రపాల్, ఎల్. రాజశేఖర్, వి.ఆర్. ఎస్. ఠాగూర్, బి. శ్రీనివాస్, ఎస్.వి. రత్నారావు, ఎ. శ్రీనివాస రావు, బిహెచ్. మాధుర్, యు. రామాంజనేయులు, వై. స్వామినాథ్, బి.హెచ్.వి.ఎల్. రాధాకృష్ణ మూర్తి, పి. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలశౌరి రాక పట్ల జనసేన నాయకుల హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ : బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి హైదరాబాదులో పవన్ కళ్యాణ్‌ను కలవడం పట్ల అవనిగడ్డ జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు స్వాగతించారు. ఈ సందర్భంగా శేషు బాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి బాలశౌరి త్వరలో జనసేన పార్టీ తీర్థం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శేషుబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పవన్ కళ్యాణ్ భావజాలంతో ఏకీభవిస్తూ బాలశౌరి జనసేన పార్టీలో చేరడానికి నిర్ణయం తీసుకొని పవన్ కళ్యాణ్ని కలవడం ఆనందంగా ఉందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం కాకుండా మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో జనసేన పార్టీ మరింత బలం పుంజుకుం టుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని తోట్లవల్లూరు గ్రామానికి చెందిన శతాధిక వద్ధురాలు మాకినేని వెంకట రత్నమ్మ (103) శుక్రవారం మృతి చెందారు. వెంకట రత్నమ్మ తన జీవిత కాలంలో ఏ రోజు అనారోగ్యానికి గురి కాలేదని, చనిపోయే వరకు కూడా తన పని తాను చేసుకుంటూ ఉండేదని, తను నడుస్తూ ఉండగా ఆకస్మాత్తుగా కుప్పకూలి ప్రాణాలు వదిలిందని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటరత్నమ్మకు కుమారుడు ఇద్దరు కుమార్తెలు, ఐదుగురు మనవళ్ళు, ముగ్గురు ముని మనవరాళ్ళు. వీళ్లకు ముగ్గురు ఆడపిల్లలు, ముగ్గురు మగ పిల్లలు ఉన్నారు.

యాకమూరులో చెరుకు తోట దగ్ధం



దగ్ధమవుతున్న చెరుకు తోట

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని యాకమూరు గ్రామంలో శుక్రవారం విద్యుత్ వైర్లు తెగి 11 ఎకరాల చెరుకు తోట దగ్ధమైన ఘటన చోటు చేసుకుంది. గ్రామా నికి చెందిన గాదె భగవాన్ రెడ్డికి సంబంధించిన తొమ్మిది ఎకరాల్లో చెరుకు తోట దగ్ధమై రూ. 1, 50, వేల నష్టం వాటిల్లిందని, బండి రాజ్యలక్ష్మి కి చెందిన రెండు ఎకరాల్లో చెరకు తోట దగ్ధమై 30 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని ఉయ్యూరు అగ్నిమాపక అధికారి జి రవితేజ తెలిపారు.



రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం : టిడిపి

ప్రజాశక్తి పెదపారుపూడి : తుఫాన్ దాటికి నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ టిడిపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వాటిని బుట్ట దాఖలు చేశారన్నారు .ఇప్పటివరకు రైతులకు పైసా కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. కోట్లాది రూపాయలతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినంత మాత్రానా దళితులకు న్యాయం చేసినట్లు కాదని, వారి అభివృద్ధికి కషి చేయలేదని విమర్శించారు. విగ్రహం ఏర్పాటుకు పెట్టిన ఖర్చును దళితుల ఆర్థిక పురోగతికి సహాయం చేస్తే వారు అభివద్ధి బాటలో ఉండేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మని ముక్కు రాంబాబు, గొరిపర్తి రవికుమార్ చప్పిడి కిషోర్ , లెనిన్ ,చీలక ఆంజనేయులు, దానబోయిన వెంకటనారాయణ, చలసాని చక్రపాణి పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : గుణదలలోని అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ నందు ప్రభుత్వ డెంటల్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు డి.రాంబాబు మాట్లాడుతూ ఓల్డ్ ఏజ్‌హోమ్‌లో ఉన్న వారికి చక్కటి ఆహారంతో పాటు వసతి ఏర్పాటుచేస్తున్నామని అలాగే వారి ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలను కూడా నిర్వహించి ఉచితంగా మందులు అందించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే దంత వైద్య శిబిరం ఏర్పాటుచేసి వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ విశ్వ చైతన్య అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.రేణుక, డాక్టర్ సాహితీ ప్రియ, డాక్టర్ లిఖిత, డాక్టర్ క్రిస్ పాల్గొని వైద్య సేవలను అందించారన్నారు. ఈకార్యక్రమంలో ఆర్మీ వైస్ ఛైర్మన్ రాబిన్ హుడ్ పాల్గొన్నారు.

సోనీ ఇన్‌జోన్ బడ్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎలక్ట్రానిక్స్ విభాగంలో అగ్రగామిగా ఉన్న సోనీ సంస్థ నూతనంగా యువత కోసం ఇన్‌జోన్ బడ్స్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సోనీ రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఈశ్వరన్ తెలిపారు. నగరంలోని సోనీ షోరూమ్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన వివరాలను తెలియచేశారు. సరికొత్త వైర్‌లెస్ ఇయర్ బడ్స్ పట్ల ఎక్కువ మంది యువత ఆసక్తి చూపిస్తున్నారని అందుకు అనుగుణంగానే సోనీ ఇన్‌జోన్ బడ్స్‌ను రూపొందించినట్లు తెలిపారు. స్పష్టమైన ధ్వనితో పాటు, అసమానమైన రీతిలో 12 గంటల బ్యాటరీ లైఫ్ ఉంటుందన్నారు. చక్కటి ఆడియోతో పాటు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునే విధంగా ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు నూతన ఉత్పత్తులను తీసుకు రావడంతో సోనీ ముందుంటుందని, ఇందులో భాగంగానే 2024లో మొదటిసారిగా ఇన్‌జోన్ బడ్స్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిన వైసిపి శ్రేణులు



గుడివాడలో పూలమాల వేస్తున్న ఎంఎల్ఏ కొడాలి నాని



పెడనలో బస్సులను ప్రారంభిస్తున్న ఉప్పాల రాము

ప్రజాశక్తి-పెడన : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ పురస్కరించుకుని నియోజక వర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి ఉప్పాల రాముఆధ్వర్యంలో శుక్రవారం భారీగా ప్రజల తరలి వెళ్లారు. పట్టణ, రూరల్ మండలం, గూడూరు,బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో విజయవాడకు తరలి వెళ్లారు ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక జెండా ఊపి బస్సులు ప్రారంభించారు. ప్రజాశక్తి-గుడివాడ : భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం, స్మతివన ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు వెళ్తున్న బైక్ ర్యాలీలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావును ప్రారంభించారు. శుక్రవారం స్థానిక నాగవరపాడు వద్ద గల అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించి ర్యాలీకి కొడాలి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్దదైన అంబేద్కర్ విగ్రహం మన విజయవాడలో ప్రారంభం కావడం గొప్ప విషయమన్నారు. ఎంపీపీ పెయ్యల అదాం, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షా, కార్యదర్శులు రేమల్లి నిలకాంత్, మామిళ్ళ ఎలీషా, నాయకులు ఏలేటి విలియంజోషి పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : బిఆర్.అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని మనసావాచా నమ్మిన ఏకైక నాయకుడు ఎవరైనా ఉన్నారంటే.. అది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ మాత్రమే అని వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య స్పష్టం చేశారు. విజయవాడలో జరిగే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గన్నవరం నియోజకవర్గం నుంచి వేలాదిమందితో తరలి వెళ్తున్న బస్సులకు పార్టీ నాయకులు జండా ఊపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్చార్జి మేచినేని బాబు, పార్టీ నాయకులు బాలస్వామి, విజయ్ కుమార్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విజయవాడలో జరగనున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం, స్మతివన ప్రారంభోత్సవ వేడుకలకు మండలం నుండి భారీ సంఖ్యలో శుక్రవారం తరలివెళ్లారు. ప్రతి గ్రామం నుండి బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత, అంబేద్కర్ అభిమానులు, దళిత నాయకులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.ప్రజాశక్తి-మోపిదేవి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. విజయవాడలో ముఖ్యమంత్రి జగన్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తరలి వెళ్తున్న వాహనాలను శుక్రవారం మోపిదేవి వార్పు వద్ద రమేష్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి తొలుత ఎమ్మెల్యే సింహాద్రి పూలమాలలతో నివాళులు అర్పించారు. మోపిదేవి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో మండలంలోని పలు గ్రామాల నుంచి బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలపై ప్రజలు విగ్రహ ఆవిష్కరణకు తరలివెళ్లారు. ప్రజాశక్తి-పమిడిముక్కల : బిఆర్ అంబేద్కర్ గొప్ప మహోన్నత వ్యక్తి అని వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్ అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని లంకపల్లి, ఐనపూరు, మంటాడ గ్రామాల నుండి బస్సులలో విజయవాడ అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవానికి తరలి వెళ్లారు. కంబపు రాంబాబు, మేరుగలక్ష్మి, గొరిగపూడి బుజ్జి పాల్గొన్నారు. ప్రజాశక్తి-పెదపారుపూడి : విజయవాడలో జరిగిన బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్క రణకు పెదపారుపూడి మండలం నుంచి బస్సులను ఎంపీడీవో టి సీతా మహాలక్ష్మి ప్రారంభించారు. సర్పంచ్ పాతూరి రమేష్, కార్యదర్శి ఎన్ సాంబశివరావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్





కోలాహలంగా మహాత్మాగాంధీ రోడ్డు








కనకదుర్గ వారధిపై

ట్రాఫిక్ జామ్



బెంజిసర్కిల్ ఫ్లైఓవర్‌పై...



ఎంవిఆర్‌లో ప్రాంగణ ఎంపికలు

తొమ్మిది మంది విద్యార్థులకు ఉద్యోగావకాశం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ముత్తవరపు వెంకటేశ్వరరావు ఇంజనీరింగ్ (ఎంవిఆర్) కళాశాలలో జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరచి ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు తెలిపారు.



నగరంలోని ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఏడుకొండలు మాట్లాడుతూ తమ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం స్టెసాలిట్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించగా తొమ్మిది మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రరు. 2.5 లక్షలు ఇవ్వనున్నారని తెలిపారు. తమ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కె.చందు, ఎం.మహేష్ కుమార్, ఎస్.కె.తన్వీర్, ఎన్ఆర్ఐ కళాశాలకు చెందిన తరుణ్, శ్రీ కృష్ణ దేవరాయ వర్శిటీకి చెందిన ఎన్.మహేష్ నాయక్, పి.విద్యాసాగర్, వాహిని కళాశాలకు చెందిన బి.ఉదయ్‌కుమార్, ఎన్.షిరిడినాథ్,లకు ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను కళాశాల చైర్మన్ ముత్తవరపు శ్రీనివాసబాబు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.బాలకృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామకృష్ణ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ విజయ్‌కుమార్ అభినందించారు.

21న విజయాస్ రవి హార్ట్‌కేర్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

గుండెజబ్బుల వైద్యంలో అందరికీ ఆధునిక చికిత్సలు అందించాలన్న లక్ష్యంతో ఈ నెల 21నుండి విజయాస్ రవి హార్ట్‌కేర్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు విజయా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ సీఈవో డాక్టర్ జి.శరత్‌బాబు తెలిపారు. శుక్రవారంనాడు సూర్యారావుపేటలోని తమ హాస్పటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడచిన దశాబ్ధకాలం పైగా విజయా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ద్వారా ఎంతోమందికి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించామని, నేడు ప్రపంచవ్యాప్తంగా గుండెజబ్బుల సమస్య విపరీతంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తుందని, అందుకోసం అన్ని వర్గాల వారికి అందుబాటులోకి అత్యున్నతస్థాయి ప్రమాణాలతో విజయాస్ రవి హార్ట్‌కేర్ సెంటర్‌ను విశిష్ట నిపుణులైన వైద్యులచే ఈ నెల 21న లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గత 12సంవత్సరాల నుండి హృద్రోగ వైద్యంలో ఎన్నో ఆధునిక చికిత్సలు అందిస్తున్న సీనియర్ ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ.రవికుమార్ మాట్లాడుతూ,



ప్రపంచస్థాయి ప్రమాణాలతో అన్ని వర్గాల వారికి కరోనరి యాంజియోగ్రామ్ (గుండె రక్తనాళ పరీక్ష), కరోనరీ యాంజియో ప్లాస్టి(సెంట్స్ అమర్చడం), పేస్ మేకర్ అమర్చడం, గుండె రంధ్రాలకు ఆధునిక డివైజ్ క్లోజర్ చికిత్స, బైపాస్ సర్జరీలు, వాల్వ్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు, బెలూన్ వాల్వోటమి చికిత్స తదితర ఆధునిక చికిత్సలను ఇక్కడ అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. తనతో పాటు బైపాస్ సర్జరీలు చేయడంలో అత్యంత ప్రావీణ్యం గల కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ ప్రశాంత్ ప్రభు నేతత్వం వహిస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత అరుదైన జపాన్‌కు చెందిన షిమాడ్జు కేతలాబ్‌ను, అధునాతనమైన ఆపరేషన్ థియేటర్, కార్డియాక్ ఐసీయూ మరియు పేషెంట్లకు అనుగుణంగా డీలక్స్ రూములు వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్, సీజీహెచ్‌ఎస్ మరియు అన్ని రకాల కంపెనీల రీయంబర్స్‌మెంట్ సదుపాయం కలదని తెలిపారు. గుండెపోటు లక్షణాలు గురించి వివరిస్తూ చాతీలో నొప్పి, మంట, ఆయాసం, గుండె దడ, చెయ్యి ఒకవైపు లాగడం, శ్వాస తీసుకోలేకపోవడం వంటి లక్షణాలు గుండెపోటుకు దారితీస్తాయన్నారు. మొదటి గంటలో గుండెపోటు సంభవించినప్పుడు వైద్యులను సంప్రదిస్తే 95శాతం పేషెంట్ రికవరీ అయ్యే చాన్స్ ఉందన్నారు. చాలామంది గ్యాస్ నొప్పి అని నిర్లక్ష్యం చేస్తున్నారని అది తగదని సూచించారు. ఇటువంటి సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో హాస్పటల్ ఛైర్మన్ జి.వెంకట్రావ్, డాక్టర్ జి.శరత్‌బాబు, ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ జి.ప్రశాంతి, డాక్టర్ ప్రశాంత్ ప్రభు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండెజబ్బులపై అవగాహన కల్పించే కరపత్రాన్ని ఆవిష్కరించారు.